సంఘటన

# కలిసి వస్తే సరి

"పాంచాలి"

"ప్రేమ గుడ్డిది" ఇది చాలా పాతమాట. ఆమాట ఎలా అన్నారో! ఎందుకన్నారో అతనికర్థం కాలేదు.

కళ్లు పోయాక ప్రేమించుకుంటారా? ప్రేమించుకున్నాక కళ్లు పోతాయా? ఇదతని సందేహం?

ప్రేమే గుడ్డిదైతే ప్రేమించుకున్నవాళ్లకు కళ్లుంటాయా? ఆ గుడ్డివాళ్లను మంచి వాళ్ల నాదర్శంగా ఎలా వాడుకోవాలి? ఇది ప్రశ్న.

ఆవిషయాన్ని గురించి అతడు చాలా ఆలోచించాడు. అతడు తేలని సమస్యమనుకున్నాడాకరుకు, ఆరోజుల్లో. ఒకసారి ఎదురైన సంఘటన.

"మీరు నాతో అబద్ధాలెందుకు చెప్పారు?"

"నేనా? అబద్ధాలు చెప్పానా?"

"ఒకటి కాదు. చెప్పినవన్నీ అవే."

"మీరు పొరపాటు పడుతున్నారు!"

"నిజమే పొరపాటే పడ్డాను. లేకుంటే ఇలా ఎందుకు జరుగుతుంది. పొరపాటుపడి నమ్మాను'

"నేమంటున్నది ...

"మీరు నటించవలసిన కర్మేంకాలింది మీకు?'

"నేను నటించలేదే!"

"ఇదికూడా నటనే! ఒకరోజు మనం పిక్చరుకు వెళ్లాం జ్ఞాపకం ఉందా?"

"ఒకసారేం? చాలా సార్లు మనమందరం వెళ్లాంగా?"

"అవన్నీకాదు, ముఖ్యంగా ఒకనాడు మా తమ్ముళ్లూ,నేనూ,మీరు వెళ్లింది."

"ఊఁ"

"అదే సినిమా?"

"శైలా మజ్నూ అనుకుంటా?"

"అది చూస్తూ నేనేమన్నాను? ప్రేమంటే అలా ఉండాలి అని నేనంటే మీరు ఔననలేదూ?'

"అనే ఉంటాను."

"ఉంటానుకాదు అన్నారు!"

"ఆఁహాఁ సరే!"

"అంటేకాదు శైలా శైనుల్లా. అనార్కలీ సలీములలా, పార్వతీ దేవదాసులలా శాశ్వతంగా ఉండాలి అన్నారు!"

"అఃఅః అన్నాను ఈనాటికి అంటాను."

"అంటే ఏం లాభం?"

"ఒక పాట పాడేనా?"

"మీకు పరాచకంగా ఉందా?"

"పరాచకం. కొంపలంటుకు పోతున్నట్లు మీరు బాధపడుతుంటే పరాచకమా? నన్నేం చేయమంటారు?"

"మీరన్నమాటలు నిలబెట్టుకోండి."

"ఏమాటలు?"

"ఆ పై జీవితాలలా ప్రేమకోసం బలైపోవాలి. ప్రేమకోసం బాధ ననుభవించాలి!"

"అలాగే మరి దానికేం బాధపడే అవకాశం రాగానే చెప్పండి. ఒకపాట ఒంటిగా పాడి నా డ్యూయెట్లా?"

"ఇంకా మీరు హాస్యంగానే మాట్లాడుతున్నారు. నన్ను వంచించారు. సర్వనాశనం చేసారు. నా జీవితాన్ని మీ పాదాల క్రింద నలిపివేయు దలిచారు."

"అట్నే మోతాదు చాలదు. ఇంకా శోకంతో, ఇంకా బాధగా, ఇంకొంచెం ఏడుపుగొంతుతో అనాలి ఏదీ అనండి?"

"మిస్టర్ మూర్తి!"

"ఈ కోపం కూడా కొంచెం బాగానే వుంది!"

"ఏమిటి మీ ఉద్దేశం?"

"అలా అడిగారు. ఇక వినండి. మీ పోర్షనైపోయింది. నా పోర్షను చాలా వుంది. ముందీ ప్రశ్నకు సమాధాన మీయండి, నేను ఎప్పుడైనా మీతో ప్రేమించానని అన్నానా?"

"ఆ."

"ఆలోచించండి. కనీసం మిమ్మల్ని తాకాలనైనా ప్రయత్నించానా? చెప్పండి."

"తాకలేదు."

"అన్నానా ప్రేమించానని"

"అనలేదేమో: మరి నవ్వుతూ నేను చెప్పినట్లల్లా అలా ఆనాటినుండి ఈనాటి వరకూ...'

"వూఁ చెప్పండి!"

"నన్ను మోసగించారు. నేను మిమ్మల్ని మసపారా? ..."

"ఏమమ్మా! ఆరడం. మూసిన గుప్పిటను తెరుస్తున్నాను వినండి. మీ తాహతేమిటి? మీ అంతస్తెక్కడ. మీ నాన్నగారేం చేస్తున్నారు?"

"............

"మాటాడు శారదా దేవి! మాటాడు. మీ నాన్నగారు జిల్లీగా వందలమంత్యల్లో సంపాదిస్తూ, గౌరవంగా ఉంటున్న కుటుంబం మీది. నాదో ఏదో డబ్బుకోసం డబ్బు తగలేసి బి. ఎ. దాకా చదివించారు. దానితో ఉద్యోగంకోసం తిరిగి తిరిగి, లంచాలు పెట్టలేక, లాయకైన రికమండేషన్లు దొరక్క, ఆకలికాగలేక, మీ తమ్ముళ్లకు ట్యూషన్లు చెప్పుకు బ్రతుకుతున్నాను. నాతోపాటు నాతల్లి ముసలి వయసులో నస్తులుండలేదనే మనా! ఆ ఇచ్చిన ఉద్యోగం నిలుపుకోడానికి మీరాడించినట్లల్లా ఆడాను. మీరు నవ్వితే నవ్వాను. సినిమా అంటే "వూఁ"అన్నాను. ఎందుక్ తెలుసా? ఆ వచ్చే నాలుగు రాళ్లూ రాకుండాపోతే బ్రతకలేనని అంతే."

"ఎంత మోసం?"

"మోసం కాదు ఆలోచించండి. నా పరిస్థితి"

"ఆనాడు ఆ వెన్నెలరాత్రి."

"ఒక్క వెన్నెల కాదు. అలాటి లక్ష వెన్నెల రాత్రులను అలాగే నెట్టేస్తాను. తప్పదు. మీరు భాగ్యవంతులు. మీ పంచబడి బ్రతుకుతున్నాను. మీమాట కాదనలేను. పొరపాటున కాదన్న మరుక్షణం నా ఉద్యోగం ఒదులుకోవలసివచ్చేది? అందుకే పద్మపత్రమిమ్మోది నీటిబొట్టులా సంచరించాను."

"అంతేగాని మీకు హృదయం లేదా?"

"ఉంది. అది అంతస్థులు దాటి ప్రయాణం చేయదు."

"ఈరోజు మీకు స్వేచ్ఛ దొరికిందని, ఇక మా అవసరం ఉండదుకదాని తెగతెంపులు మాటలా యివి?"


"నేనింకా అంత కృతఘ్నుణ్ణి కాలేదు శారదా దేవి. అంతేకాదు మీనాన్న గారికి నేనెంతో ఋణపడి ఉండాలి. ప్రతిరోజూ ఆయన్ను తలచుకోవాలి. ఆయన చలవే యిది. వారంనాడు ఆయన కెలా తెలిసిందో నేను బి.య్యే చదివానని, పిలిచి "ఏమోయ్ నువ్వు బి.ఎ చదివావా? పిచ్చివాడా! మరెందుకీ పిల్లలకు చదువుచెప్పే పని చేస్తున్నావు. అని ఒక చీటిరాసి హైదరాబాదుకు పార్సిలిచ్చారు. ఉద్యోగంలో చేరమని ఉదయం తాకీదు వచ్చింది. అందుకోసం కనీసం అన్నం పెట్టిన వాడింటికి కన్నం పెట్టరాదనే నీతికైనా నిలిచి మిమ్మల్ని పవిత్రంగా చూడాలి. మరచి పోకుండా వుండాలి.

"ఈనాడు మీరు ఎన్ని నీతులైనా చెపుతారు"

"నీతులు కాదు. జరిగేది. శారదాదేవీ! మీ నాన్నగారు మీకు ఏ గెజిటెడాఫీసర్నో తెచ్చి పెళ్లి చేస్తారు. ఆయన కోరిక ఏ కలెక్టరో, ఏ ఐ. సి. యస్. ఆఫీసరో కావాలని మీరు సుఖపడాలని'

"ఇవన్నీ యెందుకు? నన్ను నాశనం చేయ దలచారు! మోసగించారు. అదే చేయాలనుకున్నారు చేశారు. రెండు వత్సరాలు మోజుగా మీమీద........"

"ఆగండాగండి! మీరలా అనుకోవచ్చు. నా నాసంగతేమైనా ఆలోచించారా? ఒక్కమాట. మీకు సరైన చీర ఈనాడు కట్టుకున్న చీరె లాంటిది తేగలనా? నెంజీతం చాలుతుందా. మీహోదాకు తగిన రీతిలో మీరీనాడు అలవరచుకున్న పద్ధతిలో మీజీవితాన్ని తీసుకొని రాగలనా? నాతాహతు తెలిసే మీమీద కోరికలు పెంచుకోలేదు. ప్రతి కోరికను తెంచుకున్నాను. ఇది జీవితం శారదాదేవీ! జీవితం! సినిమాకాదు. కాశీమజిలీ కథ కాదు. రాజకుమార్తెను కూటికిలేని పేదరాశి పెద్దమ్మ కొడుకు ప్రేమించాలని కోట గోడలు దాట



డానికి. బ్రతుకు విలువ, జీవితపు విలువలు, లోకం అనా సైవలతో వాటి విలువల మీద తిరుగు తుంది, జరుగుతుంది''.

''మీరేనా ఈమాటంటున్నది? ప్రేమ కోసం ప్రేమికులు అడుక్కుతింటారు. పస్తు ఉన్నా తృప్తిగానే వుంటుంది వారికని అన్న నోటితోనే అంటున్నారా ఈ మాటలు?''

''అది కథల్లో వచ్చినదానికి వ్యాఖ్యానం. కడుపు వెండిన రోజు సమాజంలో డబ్బుకు విలువ పోయినవాడు మీరన్నట్టుగా వచ్చి ప్రేమో, ఘాటు ప్రేమో తీయని వెన్నెల్లో తింటూ బ్రతకవచ్చు. ఇప్పుడప్పుడే కాదు. అవాడు వంకాయిల్లో వలవు, పూరీల్లోకి బంగాళ దుంపకూరకు బదులు ప్రేమ పెట్టుకొని తినొచ్చు. వేడి వేడిగా కానీకి కొరగాని వేను మీకు న్యాయం చేకూర్చలేను. ఈనాటి ఈ సమాజ నీతి రీత్యా బ్రతకాలి మస్తాను''

''మీకూ, నాకూ వివాహం కాకపోతే నేను ఆత్మహత్య చేసుకుంటాను''.

''ఔను మరి. ఇంటర్ దాకా చదివారు. జడ్జీగారి అమ్మాయి గారు ఆత్మహత్య చాలా అవసరం. అలా చేయకపోతే మీ నాన్నగారు కోరు కేగా తెలుసు? వీధుల్లోకి కూడా లాగాలి. బజారుల్లోకి ఎక్కాలి. ఆయన బ్రతుకు వడివీధి పాలయ్యేదెలా మరి? కానీయండి. నేను వెళ్తున్నాన. కారణాలు ఒక కాగితమ్మీద రాయండి. ఒక కాపీ పత్రిక్కు పంపండి. వెళ్తూ వెళ్తూ, నేను మీనాన్నగారితో మాటాడి వెళ్తాను''.

అంటూ అతను గది ద్వారం దాపుకు వచ్చాడు అంతలో ద్వారం దగ్గరున్న అమ్మాయి తండ్రి ఎదురుగా నిలిచి తలుపు తీసుకుని వచ్చాడు. అతన్ని చూచి ఆయన

''భేష్! నేనింతకాలం పాముకు పాలు పోయ లేదు. దానం అపాత్రం కాదు. నీవు రాత్రికే వెళ్ళాలి కదూ?''

బిక్క బోయాడు. ఒళ్ళంతా వణకిపోయి ''ఔనండీ''!

''భయపడకు. నేనంతా విన్నాను. మీఅమ్మ గార్ని కూడా వెంట బెట్టుకొని వెళతావా?''

''ఆఁ వూఁ! లేదండీ!''

''లేపొకసారి ఆమెను వన్ను కలుసుకోమను. చాలా విషయాలు మాటాడాలామెతో''.

''నేనా! మీరూ....''

''అలా నీళ్ళు నములుతావేం చెప్పు''. ''ఐ. పి. యస్'' వాణ్ణో ''ఐపీయస్'' వాణ్ణో తేగలను. వాడు గుణవంతుడని ఎలా తెల్సుకోగలను.అదంతా అనవసరం. ఉద్యోగంలో జాయిన్‌కాగానే మంచి జాబ్ చూస్తాను తర్వాత''

''మీరు!''

''నోరు మూసుకుని వెళ్ళు. వెళ్ళి నీ అమ్మను పంపు. నీకు బండికి టైము లేదు త్వరగా వెళ్ళు. యిదిగో యిది ఖర్చుకుంచు.

''ఎందుకండీ! నాదగ్గరున్నది''

''ఆఁ ముందు తీసుకో'' పో....

అమ్మాయలాగే స్తంభించి పోయింది.

అతడు మెట్లు దిగి వచ్చేశాడు.

ఆయన అతని వంకా, తన పుత్రిక వంకా, చిరునవ్వుతో చూచాడు నోసలు ఎగురవేసి.

★